క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తాం



పేరూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ మంగమ్మ, తోపుదుర్తి శైలజారెడ్డి, గంగుల భానుమతి

రామగిరి: ఈ ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్సీ మంగమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకురాళ్లు తోపుదుర్తి శైలజారెడ్డి, గంగుల భానుమతి స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని పేరూరు, కురుగుండ్లకాలనీ, డ్యాంకొట్టాల తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎంపీపీలు మీనుగ నాగరాజు, కుంపటిబాగ్యమ్మ, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ క్రాహనుమంతరెడ్డి, సర్పంచులు రాజేష్, సిద్దన్న, రామ్మూర్తి , కో–ఆప్షన్ మెంబర్ ముజుబుర్, నాయకులు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, జనార్ధన్, దాసరి మోహన్, రమేష్, ఆనంద్, బాలరాజు, వెంకటేశులు, రాజశేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి, మొండెప్ప, బండారు అనిల్, బోయ నాగేంద్ర, అశ్వర్థ నారాయణ, నారాయణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

ధర్మవరం అర్బన్: పట్టణంలోని 32వ వార్డుకు చెందిన 18మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా చేసిన వారిలో వలంటీర్లు జె.పెద్దిరెడ్డి, కిషోర్, పవన్‌కుమారిభాయ్, మీనప్ప, దాదాపీర్, ఓబులమ్మ, భరణి, నరేష్, మంజులభాయ్, హనుమంతరెడ్డి, వరలక్ష్మి, మెహబూబి, భవాని, జగదీష్, కుమారి, గాయత్రి, అనిత, పద్మావతి ఉన్నారు.

కదిరి టౌన్: కుటాగుళ్లలో ఉన్న 1,2,3, సచివాలయంలోని 42 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్ విజయం కోసం కృషి చేస్తామన్నారు కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువనేత ప్రణీత్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, కౌన్సిలర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: కటారుపల్లి, గాండ్లపెంట,సోమయాజులపల్లి గ్రామ సచివాలయాలకు చెందిన 40 మంది వలంటీర్ల సోమవారం రాజీనామా చేశారు. రాజీనామ పత్రాలను ఎంపీడీఓ రామానాయక్‌కు అందించారు.

నల్లచెరువు: ఉబిచర్ల గ్రామ సచివాలయానికి చెందిన 12 మంది వలంటీర్లు సోమవారం రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు.

స్వతంత్ర అభ్యర్థి నామినేషన్

ధర్మవరం అర్బన్: ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం స్వతంత్ర అభ్యర్థిగా జె.సూర్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఆర్డీఓకు అందించారు.

టెన్త్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ



నిత్యశ్రీ (594)



అనూష (592)



మనోజ్ఞ 591



యశ్వంత్ కుమార్ రెడ్డి (590)



మధులిమ (590)



హరిణి (590)

కదిరి టౌన్: టెన్త్‌లో కదిరి బాలికల ఉన్నత పాఠశాలల్లో 89 శాతం ఉత్తీర్ణులయ్యారు. వీరిలో తబుసుమ్ 583, చరితశ్రీ 583, పఠాన్ అప్సా 581, షేక్ అపిపా 579, టి.రూహిసాదప్ 579, ఫర్హానా 576 మార్కులు సాధించారు. పట్నం ప్రభుత్వ పాఠశాల 56 శాతం, కొండమనాయిని పాల్యం 95, బ్రహ్మణపల్లి 83, కుమ్మరవాండ్లపల్లి 87, కుటాగుళ్ల 81, కేజీబీవీ కదిరి 94, గురుకుల పాఠశాల కాళసముద్రం 97, కదిరి ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర రెషిడెన్షియల్ పాఠశాల 88, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెషిడెన్షియల్ 97.5 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ చెన్నకృష్ణ తెలిపారు.

తాడిమర్రి: ప్రభుత్వం సోమవారం ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో బాలికలే పైచేయి సాధించారు. తాడిమర్రిలో 101 మందికిగాను 49 మంది, పిన్నదరిలో 25 మందికిగాను 17 మంది, కునుకుంట్లలో 13 మందికిగాను 9 మంది, ఆత్మకూరులో 8 మందికి ఆరుగురు, దాడితోటలో 28 మందికిగాను 17 మంది, కేజీబీవీలో 39 మందికిగాను 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

పుట్టపర్తి: బుక్కపట్నం బాలికల పాఠశాలకు చెందిన చిత్తూరి రాఘవేంద్ర కుమార్తె సౌమ్య 592 మార్కులు సాధించగా, ఇదే పాఠశాలకు చెందిన యశస్విని 580 మార్కులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గోపి కుమార్తె భువనేశ్వరి 569 మార్కులు సాధించింది.

ముదిగుబ్బ: టెన్త్‌లో మండల వ్యాప్తంగా 574 మంది పరీక్షలకు హాజరుకాగా 532 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ రమణప్ప తెలిపారు. కేజీబీవీలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల విద్యార్థిని గౌతమీ 585, యామిని 584 మార్కులు సాధించారు. బాలికల ఉన్నత పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో రీతుసోహాన్ 574 మార్కులు, బిందుశ్రీ 572,బాలుర ఉన్నత పాఠశాల విక్టర్ 573, కేఆర్ కుశాల్ 565 మార్కులు సాధించారు.

ధర్మవరం అర్బన్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పాఠశాల ఫౌండర్ శెట్టిపి రామిరెడ్డి, కరస్పాండెంట్ నిర్మలా జయచంద్రారెడ్డి సోమవారం తెలిపారు. యనమల నిత్యశ్రీ 594, భీమనపల్లి అనూష 592, చింతలపల్లి తరుణ్ కుమార్‌రెడ్డి 582, కోట్ల జ్ఞానరూప 578, హర్షవర్ధన్ రెడ్డి575, అక్షర 569, జీవన్569 నిఖిలేశ్వరి 564 మార్కులు సాధించారని తెలిపారు. ఇక బీఎస్‌ఆర్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి గిర్రాజు సాగర్ 593 మార్కులు సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం రాంప్రసాద్ సోమవారం తెలిపారు. పట్టణంలోని బీఎస్‌ఆర్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు పదో తరగతి పరీక్షా ఫలితాలలో ప్రతిభ చూపారని పాఠశాల హెచ్‌ఎం ఉమాపతి సోమవారం తెలిపారు. పాఠశాలలో 212 మంది పరీక్షలు రాయగా 175 మంది ఉత్తీర్ణులయ్యారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని హారిణి 590, మధురిమ 590, స్పందన 587, కుందన 586 మార్కులతో ప్రతిభ చూపారు. పట్టణంలోని యశోద పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ చూపారని పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్, ప్రిన్సిపల్ అనూప్‌కుమార్ సోమవారం తెలిపారు. 129 మంది విద్యార్థుల్లో 580కిపైగా 9 మంది, 540కిపైగా 51 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు.

చెన్నేకొత్తపల్లి: మండలంలో తొమ్మిది ఉన్నత పాఠశాలల్లో 452 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరుకాగా.. 374 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓలు మున్వర్‌బాషా, ప్రసన్నకుమార్ నాయుడు తెలిపారు. కేజీబీవీ విద్యార్థిని మనోజ్ఞ 591 మార్కులు సాధించింది. మండలంలో 82.74 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

బత్తలపల్లి: బత్తలపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో 87 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వారిలో 60 మంది బాలికల ఉన్నత పాఠశాలలో 92 మందికిగాను 73 మంది, రామాపురం జెడ్పీహైస్కూల్‌లో 26 మందికిగాను 23 మంది, మాల్యవంతం జెడ్పీ హైస్కూల్‌లో 20 మందికిగాను 15 మంది, నల్లబోయనపల్లి జెడ్పీ హైస్కూల్‌లో 17 మందికిగాను 16 మంది ఉత్తీర్ణత సాధించారు. రామాపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు కమతం మౌనిక 578, బండి ప్రియాంక 571 మార్కులతో ప్రతిభచాటారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 284 మందికి గాను 223 మంది(79 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు చాముండేశ్వరి, సుధాకర్‌నాయక్ తెలిపారు. స్థానిక ఎంజేపీ బాలుర పాఠశాలలో(రేగాటిపల్లి) 76 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వారిలో 75 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి తెలిపారు.

గాండ్లపెంట: మండల వ్యాప్తంగా టెన్త్ ఫలితాల్లో 88.93శాతం ఉత్తీర్ణత సాధించినట్లు సోమవారం ఎంఈఓ క్రిష్ణానాయక్ తెలిపారు. కాగా కస్తూర్బా పాఠశాలలో 37 మందికి 37 మంది ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాలు సాధించారు. కేజీబీవీలో నలుగురు బాలికలు 500 పైగా మార్కులు సాధించారు. గాండ్లపెంట ఉన్నత పాఠశాలలో మహమ్మద్ అదిల్ 566 మార్కులు సాధించాడు.

ఎన్పీకుంట: టెన్త్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు మండల విద్యాధికారి గోపాల్ నాయక్ తెలిపారు. మొత్తం 298 మందికిగాను 251 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. గూటిబైలు జెడ్పీహైస్కూల్ విద్యార్థులు వై.నిఖిత్ రాయల్ 576, ఎస్.హేమలత 574, ఎన్పీకుంట జెడ్పీహైస్కూల్ విద్యార్థి పి.అజయ్‌కుమార్ 565 మార్కులు సాధించారన్నారు.

నల్లమాడ: జెడ్పీహెచ్‌ఎస్ కురుమాల, ఆర్.రామాపురం గురుకుల పాఠశాలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించగా రెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో 98.30 శాతం, కస్తూర్బా 87, సీ.బడవాండ్లపల్లి ఉన్నత పాఠశాలలో 83, నల్లమాడ 81 శాతం, యర్రవంకపల్లి ఉన్నత పాఠశాల, ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో 80, దొన్నికోట జెడ్పీహెచ్‌ఎస్ 78, పాతబత్తలపల్లి ఉన్నత పాఠశాలలో 77 శాతం విద్యార్థులు పదో తరగతి పాసయ్యారు.

కొత్తచెరువు: టెన్త్‌లో ప్రభుత్వపాఠశాలల విద్యార్థులు 439 మందికిగాను 401 మంది(91.34 శాతం) పాసైనట్లు ఎంఈఓ జయచంద్ర తెలిపారు. చెన్నరాజులపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి సరిత 591, కొత్తచెరువు బాయ్స్ హైస్కూల్ యశ్వంత్‌కుమార్ 590, బాలికల హైస్కూల్ వర్షిణి 585, బండ్లపల్లి హైస్కూల్ దీక్షిత 575, కేశాపురం హైస్కూల్ రెడ్డి చైత్ర 577, తలమర్ల హైస్కూల్ గీతిక 574 మార్కులు సాధించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సత్తా

కనగానపల్లి: పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. కనగానపల్లి మండలంలో ఆరు జిల్లా పరిషత్ పాఠశాలలతో పాటు మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల్లో మొత్తం 302 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాశారు. 260 మంది (86 శాతం) ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్ చెందిన నాగశ్రీ 576 మార్కులు, మామిళ్లపల్లి, కనగానపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన సాయి చైతన్య, నవీత 570 మార్కులు, మోడల్ స్కూల్ గోవర్ధన్ 568 మార్కులు సాధించారు. మధుమిత 590 మార్కులు సాధించింది.

అమడగూరు: టెన్త్‌లో అమడగూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి చందు 590 మార్కులు సాధించాడు. మండల వ్యాప్తంగా 219 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 179 మంది(81.73 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఇంకా మండలంలోని 8 ఉన్నత పాఠశాలల్లో దాదాపు 15 మంది విద్యార్థులు 500 పైబడి మార్కులను సాధించారు.

పుట్టపర్తి అర్బన్: పెడపల్లి హైస్కూల్‌లో 108 మందికి 83 మంది ఉత్తీర్ణులు కాగా ఇందులో అత్యధికంగా జాహ్నవి 580, మహిత 560, తేజశ్విని 555 మార్కులు సాధించారు. బీడుపల్లి హైస్కూల్‌లో 48 మందికిగాను 28 మంది ఉత్తీర్ణత సాధించగా ఇందులో సుమిత్ర 575 మార్కులు తెచ్చుకుంది. పుట్టపర్తి ఉన్నత పాఠశాలలో 80 మందికి 69 మంది, ఎనుములపల్లి హైస్కూల్‌లో 93 మందికిగాను 75 మంది ఉత్తీర్ణత సాధించగా ఇందులో ముస్రత్ 592, జస్విత 586, లహరి 572 మార్కులు సాధించారు. జగరాజుపల్లి హైస్కూల్‌లో 22 మందికి 19 మంది ఉత్తీర్ణులయ్యారు. వెంగళమ్మచెరువు పాఠశాలలో 65 మందికిగాను 54 మంది ఉత్తీర్ణత సాధించగా ఇందులో స్వరూప 582 మార్కులు సాధించింది. గంగిరెడ్డిపల్లి హైస్కూల్‌లో 20 మందికిగాను 18 మంది, నిడిమామిడి హైస్కూల్‌లో 37 మందికి 32 మంది, ఏపీ మోడల్‌స్కూల్‌లో 51 మందికి 51 మంది ఉత్తీర్ణత సాధించగా ఇందులో వెన్నెల వర్షిణి 586, గ్రీష్మ 571 మర్కులు తెచ్చుకున్నారు.

రామగిరి: మండలంలో 456 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయగా.. 348 మంది(76.32 శాతం) ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు. నసనకోట ఏపీఆర్‌ఎస్ విద్యార్థిని భవ్యశ్రీ 575 మార్కులతో టాపర్‌గా నిలిచింది. మోడల్ స్కూల్ విద్యార్థిని అభినయ 569, ఏపీఆర్‌ఎస్ పేరూరు విద్యార్థి శ్రీకాంత్ 566, పోలేపల్లి జెడ్పీహెచ్ విద్యార్థి అభిషేక్ రెడ్డి 563 మార్కులు సాధించారు.

తలుపుల : టెన్త్‌లో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 170 మందికిగాను 167 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఇందులో వై.సుశాంత్‌రెడ్డి 589, బి.హాసిని 584),జి. జ్యోష్న 583 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం శంకరన్న తెలిపారు. కేజీబీవీలో 37 మందికిగాను 36 మంది పాసైనట్లు ఎస్‌ఓ మోహనమ్మ తెలిపారు.

మెరిసిన పీసీఎంఆర్ విద్యార్థులు

ధర్మవరం: పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రూపారాజా పీసీఎంఆర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొత్తం 153 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వందశాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ మార్కులు సాధించారు. హరిణి 593, గ్రీష్మ 590, శరత్‌సాయి 586, డీఎస్ రేవంత్ 585, జయసూర్య 585, మోక్షిత 583, లేఖన583, నేహారెడ్డి 581, రూపేష్‌రెడ్డి 581, ఆకాష్‌రెడ్డి 580 మార్కులు సాధించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 మార్కుల పైన 96 మంది, 550 మార్కులకు పైగా 43 మంది మార్కులు సాధించారన్నారు.



హరిణి (593)



గ్రీష్మ (590)



శరత్‌సాయి (586)



డీఎస్ రేవంత్(585)



జయసూర్య(585)

రథోత్సవానికి ఏర్పాట్లు

తాడిమర్రి: స్థానిక లక్ష్మీ చెన్నకేశవస్వామి రథోత్సవానికి భారీ ఏర్పాట్లు చేసినట్లు డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. స్థానిక స్వగృహంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంగళవారం జరగనున్న రథోత్సవానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, హిందూపురం ఎంపీ అభ్యర్థి శాంతమ్మ హాజరవుతారన్నారు. రథోత్సవంలో భక్తుల ఆకర్షణ కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు, రాతిదూలం లాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, నాయకులు మదమంచి మల్లికార్జున నాయుడు, మారక శివారెడ్డి, సిద్దే రామకృష్ణారెడ్డి, బొమ్మక ఆదినారాయణరెడ్డి, సిద్దే రవీంద్రారెడ్డి, బీ.చిన్నగంగిరెడ్డి, బండారు నారాయణస్వామి, బీసాని లక్ష్మన్న పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ముదిగుబ్బ: కొండగట్టుపల్లి పంచాయతీకి చెందిన సాంబశివారెడ్డి, నాగమునినాయక్, శ్రీనివాసులు, అంజియాదవ్, గంగులప్ప యాదవ్‌లతో పాటు పలు కుటుంబాలు సోమవారం ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ధర్మవరంలోని తన నివాసంలో ఎమ్మెల్యే వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మక్బూల్ అహ్మద్‌ను గెలిపించండి



బూరుగుపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న అబుజర్

కదిరి అర్బన్: వైఎస్సార్‌సీపీ కదిరి అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించాలని ఆయన కుమారుడు బీఎస్ అబుజర్ కోరారు. బూరుగుపల్లిలో సోమవారం నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్ నాయక్, సర్పంచ్ భాస్కర్, నాయకులు మణికంఠనాయక్, క్రిష్ణానాయక్ పాల్గొన్నారు.

కదిరి టౌన్: కదిరిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దామని ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ తనయుడు అఖిల్ కోరారు. సోమవారం 34వ వార్డులో కౌన్సిలర్ గిరిజమ్మ రవి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు షాను, నాసిర్, ఓంప్రకాష్, నాయకులు ఈశ్వరయ్య, రాము, పవన్, చంద్ర, బాబా, నిసార్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి



చెన్నేకొత్తపల్లి: కోటంపల్లిలో మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



కనగానపల్లి: ప్రకాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి భారీగా తరలివచ్చిన జనం

కనగానపల్లి: వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు మరోసారి ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని ముక్తాపురంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. స్థానిక వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గజమాలలు, హారతులతో ఘన స్వాగతం పలికారు. మొదట ఎస్సీ కాలనీలో ప్రచారం ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం స్థానిక రచ్చకట్ట వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల బహిరంగ సభలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారన్నారు.

ముక్తాపురం గ్రామస్తులకు కృతజ్ఞతలు

గ్రామంలో వర్గ విబేధాలు వీడి అందరూ కలసికట్టుగా వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపిన ముక్తాపురం గ్రామస్తులకు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న ఈ గ్రామాన్ని గతంలో టీడీపీ నాయకులు ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాగానే గ్రామంలోని ఎస్సీ, బీసీలకు భూ పట్టాలు మంజూరు చేయిస్తామన్నారు. ఏటా ముక్తాపురం చెరువుకు నీరు తీసుకొస్తామన్నారు. ఇందుకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి భారీ మెజారిటీ అందిస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, కమలనాభరెడ్డి, నరసింహాగౌడ్, జెడ్పీటీసీ మారుతిప్రసాద్, మాజీ జెడ్పీటీసీ అంకె లక్ష్మన్న, డైరెక్టర్ ప్రభాకర్, మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, నాయకులు ముక్తాపురం లక్ష్మీనారాయణరెడ్డి, నాగముని, సుధీర్‌రెడ్డి, రమణారెడ్డి, కె.రామలింగారెడ్డి, సర్పంచులు నారాయణ, ఓబిరెడ్డి, మాజీ సర్పంచులు సూర్యశేఖర్‌రెడ్డి, దాసరి రామకృష్ణ పాల్గొన్నారు.

పరిటాల కుటుంబం చేసింది శూన్యం

చెన్నేకొత్తపల్లి: అభివృద్ధి చేస్తున్న వారిని గుర్తించి మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఓటర్లకు సూచించారు. సోమవారం పైల బోయలపల్లి, కోటంపల్లి, కొండకిందపల్లి, వెంకటంపల్లి, పులేటిపల్లి, పల్లెన్నగారిపల్లిలో చేపట్టారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేకు గ్రామస్తులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. పరిటాల కుటుంబం అధికారంలో ఉన్నప్పటికీ నియోజకవర్గ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదన్నారు. పరిటాల సొంత మండలంలోని పేరూరు డ్యాంకు నీరందించిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు. ఈ ఎన్నికల్లో తనను, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ మాట్లాడుతూ ఓటర్లు తమపై నమ్మకం ఉంచి ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు డోలా రామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ నర్శిరెడ్డి,నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి, మాడెం ప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మి మోసపోవద్దు



మక్బూల్‌కు గజమాలతో స్వాగతం పలికిన బొమ్మిరెడ్డిపల్లి గ్రామస్తులు



ఎంపీటీసీ పుల్లయ్యకు కండువా వేస్తున్న మక్బూల్ అహ్మద్

నల్లచెరువు: ఆచరణ సాధ్యం కానీ హామీలిచ్చే చంద్రబాబును నమ్మి మోసపోవద్దని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ప్రజలను కోరారు. సోమవారం జోగన్నపేట, చిన్నయల్లపల్లి, బొమ్మిరెడ్డిపల్లి, రాట్నాలపల్లి, చెవిటివారిపల్లి, తిరుమల దేవరపల్లి, మద్దిమడుగు, నీలవాండ్లపల్లి, దామవాండ్లపల్లి, కెపూలకుంటలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మక్బూల్‌కు గజమాలతోస్వాగతం పలికారు. మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ 600 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి అధికారం రాగానే మేనిఫెస్టోనే మాయం చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కదిరి అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి, అత్తార్ చాంద్‌బాషా, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల హరిప్రసాద్, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లోకేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ అనిత, విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, కన్వినర్ బట్టీ హైదర్‌వలి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ భాగ్యమ్మ,శివశంకర్, సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్‌రెడ్డి, సర్పంచులు శ్రీనాథ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, యూసుఫ్, ఎస్ మొలకలపల్లి సింగల్ విండో అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు నరసింహారెడ్డి,భాస్కర్‌రెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ విభాగం కార్యదర్శి నజీర్, నాయకులు శ్రీకంఠ రెడ్డి, రత్నశేఖర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, గోపాల్‌రెడ్డి, సూరి, క్రిష్ణారెడ్డి రమణారెడ్డి, వేమనారాయణ,రామచంద్రారెడ్డి సి. హరినాథ్‌రెడ్డి, జిలాన్, మహేంద్రారెడ్డి, తిరుపాల్‌రెడ్డి, సాంబశివ, సోముశేఖర్‌రెడ్డి పవన్‌కుమార్‌రెడ్డి, బి.శ్రీనివాసులురెడ్డి, వెంకటరెడ్డి లక్ష్మీపతి, మధుసూదన్‌రెడ్డి, రమణ, దొడ్డెప్ప, అక్బర్, నవాజ్, ఆదెప్ప, కరీంఖాన్, మహేశ్వర్‌రెడ్డి, బషీర్, సీనియర్ నాయకులు నిరంజన్‌రెడ్డి, మాధవరెడ్డి, కళ్లపల్లి శ్రీనివాసులు, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

సొంతగూటికి ఎంపీటీసీ పుల్లయ్య

కదిరి టౌన్: కుమ్మరవాండ్లపల్లి ఎంపీటీసీ–2 పుల్లయ్య వైఎస్సార్‌సీపీలో చేరారు. ఇటీవల గ్రామానికి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన టీడీపీ అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ తన ఇంటికి వచ్చి బలవంతంగా ఆ పార్టీ కండువా వేశారన్నారు. సోమవారం పుల్లయ్య ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను కలవగా ఆయన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి మణికంఠనాయక్, నాయకులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



జీనులకుంటలో ప్రచారం చేస్తున్న నేతలు

గాండ్లపెంట: వేపరాల, జీనులకుంట పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ బత్తల వెంకటరమణ ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. బాబ్‌జాన్ అనే టీడీపీ కార్యకర్త వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ మండల ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ తాతం జగన్మోహన్, కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డిచంద్రశేఖరరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జక్కల నరసింహాగౌడ్, కన్వీనర్ బహువుద్దీన్,ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు, మాజీ జెడ్పీకోఆప్షన్‌సభ్యుడు అబ్దుల్‌రాఫ్, నాయకులు మాజీ కదిరి మార్కెట్‌యార్డు చైర్మన్ చిద్రపు భాస్కరరెడ్డి, రమణానాయక్, గజ్జల లోకేశ్వరరెడ్డి,రామ్‌దాస్‌నాయక్, నాగార్జున రెడ్డి, ఆకుమళ్ల ఆజీమ్, ఈశ్వరరెడ్డి, క్రిష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి, రామాంజులరెడ్డి, మాజీ డైరెక్టర్‌లు పురుషోత్తంరెడ్డి, మేకల నరసింహులు, ఫారుక్, అన్నదాత రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ విజయవంతం చేద్దాం

అమడగూరు: ఈ నెల 24 వ తేదీన పుట్టపర్తిలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మండలంలోని 10 పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులతో కలసి సమావేశాలు ఏర్పాటు చేశారు. ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ కవితా శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే టీడీ నాగరాజారెడ్డిని కలిసిన నాయకులు



టీడీ నాగరాజారెడ్డితో చర్చిస్తున్న నాయకులు

నల్లమాడ: నల్లమాడ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత టీడీ నాగరాజారెడ్డిని రెడ్డిపల్లిలోని ఆయన స్వగృహంలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు కలిశారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ సలహా బోర్డు సభ్యులు కే.రవిచంద్రారెడ్డి, చారుపల్లి మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు ఉంట్ల లక్ష్మీపతి రెడ్డి, ముక్తాపురం రమణారెడ్డి, శంకర్‌రెడ్డి, యర్రసూరి, శ్రీరాములు తదితరులు నాగరాజారెడ్డిని కలిసి వైఎస్సార్ సీపీలో చేరాలని ఆహ్వానించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఒకటి, రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటానని చెప్పినట్లు నాయకులు తెలిపారు.